గమనిక:
సాహిత్య పేజీ 'చెలిమె' ఇకపై ఆదివారానికి బదులు సోమవారం ప్రచురితమవుతుంది.

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

తల్లడిల్లుతున్న తెలంగాణకు తోడుగా..

కలలో కూడా తలంపునకు రాకూడదని కోరుకున్నది కండ్ల ముందటికొచ్చింది. పొలం గట్టున కరువు ముచ్చట్లు, ఊరి అరుగులపై కన్నీళ్ల పలవరింతలూ తిరగబెట్టాయి. 'ఊరిడిసి నే బోదునా.. ఉరివేసుకొని నే సద్దునా'... అని ఆనాటి గాయాల తెలంగాణ గానమై, గుండెల్ని మెలేసిన దినాలు పల్లెలకు తిరిగి తారసపడుతున్నాయి. చేతికొచ్చిన పంటకు తలకొరివి పెట్టలేక, తరుము తున్న బాధ్యతలను తప్పించుకోలేక రైతన్నలు రాలిపోతున్నారు. పొలమే ఇలవేల్పైన ప్రభుత్వం దూరమై, హలమే ఎరుగని సర్కార్‌తో సమస్యల గంప నెత్తికెత్తుకుంది మన తెలంగాణ.

పదేండ్ల పాటు పారిన కాలువలు ఎండి ఎక్కిరిస్తుంటే, మత్తడి దుంకిన చెరువులు తడి కనపడని ఎండమావులైపోతుంటే, వరిమడులెండి, మట్టిని పిసికిన గుండెలు మండిపోతుంటే మళ్లీ సేతానమే డుందిరా.. తెలంగాణ చేల్లన్నీ బీళ్లాయెరా అనే శోక గీతంలా ఊర్లన్నీ మారిపోయాయి. పాత దినాలను, పల్లేర్ల కాలాన్ని గ్రామాలిప్పుడు అనుభవంలో తడుముతున్నాయి. ఢిల్లీ తప్ప గల్లీ కానలేని పాలకులకు పల్లెకొచ్చిన ఈ ముప్పు నెత్తికెక్కడమేలేదు. 'పాడిందే పాడరా పాసుపండ్ల సోదరా' అన్న సామెతలా పాత ప్రభుత్వంపై పండ్లు కొరుకుడే సర్కార్ పనితనంగా మారిపోయింది.

డాక్టర్ ఆంజనేయగౌడ్
98853 52242

నీటి ట్యాంకర్లతో పొలాల్లో కల్లాపి జల్లుకునే కష్టాల పాలయ్యారు రైతులు. బొట్టుబొట్టు కోసం బావుల్లో దేవులాడే బొక్కెనలా మారి తండ్లాడుతున్నారు. దశాబ్దకాలం రాజులా బతికిన రైతు, రోదనతో రోడ్డు పాలయ్యాడు. రోమ్ తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ తన్మయత్వంలో మునిగిన రోమన్ చక్రవర్తిలా రేవంత్‌రెడ్డి సర్కార్ రాజకీయోన్మాదంలో ఒళ్లు మరిచిపోయి విహరిస్తున్నది. నదికి నిప్పెట్టాలనే విపరీత ధోరణితో, నిందలను నిజంగా మూపే కుయుక్తులకే కాలం వెచ్చిస్తున్నది. విత్తుకూ పొలానికీ పొత్తు కలిపి, పంటను ఇంటికి చేర్చడం కోసం కేసీఆర్ ప్రభుత్వం పడ్డ కష్టం విలువెంతో అన్నదాతలు ఇప్పుడు చర్చించుకుంటున్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, చెరువులు అంటూ నిత్యం పంటల విప్లవం కోసం చెమటోడ్చింది గులాబీ సర్కార్. నలుచెరుగులా నీటి సిరులు పారించేందుకు వ్యవస్థలన్నీ ఒళ్లొంచి శ్రమించేలా చేశారు నాటి సీఎం కేసీఆర్. పంట ఎండడమంటే, భ్రూణ హత్యకు మించిన పాపమని నమ్మే పాలనలో తెలంగాణ పదేండ్లు పంటల మాగాణమై వర్ధిల్లింది.

కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయ, నీటి, విద్యుత్తు రంగాల్లో సమూల మార్పులు చేసింది. తద్వారా తెలంగాణలో సాగు విస్తీర్ణం, ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగాయి. అన్నమో రామచంద్ర అని అలమటించిన మన తెలంగాణ.. స్వయం పాలనలో నిండైన బువ్వ గిన్నెగా వర్ధిల్లింది. నీళ్లు, కరెంటు, పెట్టుబడి సహాయం, ఎరువులు.. ఇలా ఎన్నో విధాల రైతన్నలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరాగా నిలబడటం వల్ల కోల్పోయిన బతుకును తెలంగాణ మళ్లీ గెలుచుకుంది. ప్రజల జీవితాల్లో ప్రభవించే మార్పులో కనపడే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది. కానీ, కలువనంత దూరం కాను, చేరుకోలేనంత దుర్భేద్యం కానని గప్పాలు కొట్టుకునే రేవంత్ సర్కార్.. ఢిల్లీకి అందుబాటులో, పల్లెకు అందని ఎత్తులో స్వల్పకాలంలోనే వికార మైన శిఖరంలా ఎదిగింది. రాహుల్‌కు చేరువగా, రైతులకు దూరంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విహరిస్తున్నది. సోనియాగాంధీని మభ్యపెడుతూ, మోదీని ప్రాధేయపడుతూ జనాన్ని యాతనపెడుతున్నది. ఎదురొస్తున్న వేసవి ఇక్కట్లపై అవగాహన కొరవడి, రాజకీయ కుట్రల కోసం కాళేశ్వరాన్ని ఎండబెట్టడం ఎంత అవివేకం? ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టు కింద పంటపొలాలు ఎండిపోతున్నా, మొద్దునిద్రలో జోగడం ఎంత మహా నేరం? విలవిల్లాడుతూ రైతులు చివరికి ఒక్కొక్కరుగా ఒరిగిపోతున్నా మీనమేషాలు లెక్కబెడుతున్న రేవంత్ సర్కార్‌ది రాకాసి నైజం కాదా? నీళ్ల పారిన తెలంగాణలో కన్నీళ్లు వరద అవుతుంటే గ్రామాల గుండెలు పగులుతున్నాయి. రైతులు, కౌలు రైతులకు రూ.15 వేల భరోసా హామీ ఇచ్చిన ధర్మాత్ములు.. ఆ నూకలూ కొండెక్కించి చివరికి సాగునూ పాడెక్కిస్తున్నారు. మాయమై పాత గుర్తులైన ట్యాంకర్లు, జనరేటర్లు, లాంతర్లను మళ్లీ జనం చేతికిచ్చి పాత రోజుల్లోకే తిరిగి పంపిస్తున్నారు.

> ఈ ఇందిరమ్మ రాజ్యంలో రైతులే కాదు, అన్ని వర్గాల ప్రజలు వేదనకు గురవుతున్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల పరీక్షల ఫీజులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన హస్తం పార్టీ.. నేడు టెట్‌తో సహా వివిధ పరీక్షా ఫీజులను భారీగా పెంచి వసూలు చేస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి, 99 శాతం భర్తీ ప్రక్రియ పూర్తి చేసిన ఉద్యోగాలకు నియామక పత్రాలు అందిస్తూ అబద్ధాల పారాయణం పఠిస్తున్నది. వంద రోజులు దాటినా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కోసం ఒక్క అడుగూ ముందుకేసిందే లేదు.

ఎన్నికలకు మునుపు టీఎస్‌పీఎస్సీ గత సభ్యుల నియామకంపై రాజకీయ నిరుద్యోగుల ఆరోపణ చేసి, నిరుద్యోగుల్లో అనుమానాలు పెంచింది కాంగ్రెస్ పార్టీ. కానీ, కొత్త కమిషన్‌లో పక్క రాష్ట్ర వాసినే కాదు, రాజకీయ నిరుద్యోగినీ నియమించి నోటితో చెప్పి నొసటితో యువతరాన్ని వెక్కిరించింది రేవంత్ సర్కార్. అంబేద్కర్ ఆవహించినట్లుగా సామాజిక న్యాయంపై ఊరూరా ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు ఏలుబడిలోకొచ్చాక ఏం చేస్తున్నారో యావత్తు తెలంగాణ సమాజం చూస్తున్నది. మంత్రి మండలిలో, నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయాన్ని సమాధి చేసి.. సబ్బండ వర్గాలకూ పట్టపగలే చుక్కలు చూపెడుతున్నది. ఇంకా ఆవేదన కలిగించే దుర్మార్గం ఏంటంటే.. గురుకుల వసతి గృహాలలో విద్యార్థుల ఆత్మహత్యలు, హత్యలు జరుగుతున్నా చర్యలే కాదు, కనీసం పర్యవేక్షణే లేదు. వందరోజుల్లోనే 70 ఏండ్ల కాంగ్రెస్ బ్రాండ్ పరిపాలనను రుచి చూపించారు. రాజకీయాల్లోనూ ఫిరాయింపులు, విలువలు వల్లించిన ఉత్త ఉత్తమోత్తములు నేడు ఊసర వెల్లులూ బెదిరిపోయేలా బరితెగిస్తున్నారు. ప్రతిపక్షంలో పొంకనాల పోషయ్యల్లా ప్రవర్తించి, అధికార పీఠమెక్కగానే ఉత్త చేతుల భిక్షపతిలా ప్రజలకు భారంగా మారిపోయారు. సమస్యల పరిష్కారానికి, విధానాల అమలుకు జరగాల్సిన మంత్రిత్వ శాఖల సమీక్షలను.. అధికారులు, కాంట్రాక్టర్లను బ్లాక్‌మెయిల్ చేయడానికి వేదికగా చేసుకుంటున్నారు. దీన్ని ప్రజా ప్రభుత్వమని అనాలా లేక పీడించే ప్రభుత్వమని పిలువాలో ప్రజలే నిర్ణయించాలి.

> తల్లీ.. ఏవీ నిరుడు కురిసిన ఆ సిరులన్నట్లుగా గత పదేండ్ల సాగును తలుచుకొని, నేటి సంక్షోభానికి దుఃఖం దిగమింగాల్సిన దుస్థితి దాపురించింది. దేశంలో తెలంగాణను తలెత్తుకునేలా చేసిన కారణ జన్ముడు కేసీఆరే.. మళ్లీ తల్లడిల్లుతున్న తెలంగాణకు తోడుగా నిలబడాల్సిన పరిస్థితి రావడం ఎంత ఆవేదన భరితమో కదా! క్యూబాకు విముక్తి కల్పించి, ఉత్తర అమెరికా దేశాల దాస్యాన్ని దూరం చేయడానికి కదిలిన చేగువేరాలా తెలంగాణ నుంచి దేశ రాజకీయాల గుణాత్మక మార్పునకు మరో సమరానికి నేతృత్వం వహించాల్సిన నేత.. మళ్లీ తెలంగాణకు తిరగబెట్టిన గాయాలను నయం చేయడానికే నడుం కట్టాల్సి రావడం బుద్ధి జీవులను కలతపరుస్తున్నది. ఈ స్థితి తెలంగాణ సమాజానికి మరో నూతన అనుభవం.

బహుశా ఏదో మిగిలిపోయిన, ఈ నేలకు అవసరమైన మహా మార్పునకు కేసీఆర్ అవసరమని ప్రకృతి నిర్ణయమేమో? కేసీఆర్ లాంటి నాయకుడు దేశం వైపు బైలెల్లిపోతే తెలంగాణ పునాదిలో పొడవాల్సిన కొత్త పొద్దుకు మంటలు రాజేసే మహా నాయకుడు మళ్లీ ఎక్కడి నుంచి రావాలి? ఈ పరిణామం కూడా మన తెలంగాణకు మంచికోసమేనేమో? కాకపోతే అవి నీతి అభాండాలు, అర్థం లేని నిందలతో గత ప్రభుత్వ చారిత్రక పనులపై బురదజల్లి.. కేసీఆర్ కార్యాచరణను నిలువరించాలని రేవంత్ సర్కార్ కలలు కంటున్నది. నెహ్రూ నుంచి కరుణానిధి దాకా, ఇందిరాగాంధీ నుంచి కనిమొళి వరకు ఆరోపణలను ఎదుర్కోక తప్పలేదు. ఆ మాటకొస్తే స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీకి సమకూరిన నిధులపై కూడా నిందలు మోపారు. అంబేద్కర్‌ను బ్రిటిష్ పాలకుల బంటు అని తూలనాడారు. కానీ, నిందలన్నీ నిజమైపోవు, అధికారం మోపే ఆరోపణలన్నీ అంటుకోవు. చరిత్ర అధ్యయనం చేసిన ఏ పాలకుడూ కక్షతో వ్యవస్థలను విపక్షాలపై ఉసిగొల్పలేదు. తండ్లాటల్లోకి తెలంగాణను నెట్టి, తగువులాటలతో దృష్టి మళ్లించాలనే హస్తం సర్కార్ చర్యలు అభాసుపాలైపోతాయి. కేసీఆర్ మాత్రం తల్లడిల్లుతున్న తెలంగాణకు తోడుగా నిలబడితీరుతారు. ఆ చారిత్రక పాత్రను మళ్లీ భుజానికెత్తుకొనే.. నేడు పొలాల్లో కలియతిరిగి, రైతుల కన్నీరును తుడిచి, వారి బతుకుకు భరోసానిచ్చే కార్యాచరణ కోసం కదులుతున్నారు. అలాగే గులాబీ బలగం కూడా మళ్లీ తెలంగాణకు మంచి రోజులొచ్చేదాకా పోరు దారిని విడువదు.

(వ్యాసకర్త: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్)

నేను చూసుకుంటా

తెలంగాణ ఉద్యమ ద్రోహి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన విశ్వాస ఘాతకుడు, కుటుంబ ప్రయోజనాలే తప్ప మరేదీ పట్టని అహంకారి కడియం శ్రీహరి. బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఆయన నమ్మకద్రోహం చేసిన సందర్భంగా పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను మళ్లీ నమ్మ బలుకుతూ ఈ మోసానికి సాక్షులుగా హైదరాబాద్‌కు రావాలని ప్రాధేయపడుతున్నాడు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి ఎంపీ, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లాంటి అనేక పదవులను అనుభవించి, మళ్లీ కుమార్తెకు ఎంపీ సీటును సాధించుకొని, దళిత నాయకులందరిని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేసి తల్లి పాలు తాగి, రొమ్ము గుద్దిన చందంగా పార్టీని వీడుతున్నాడు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని గెలిపించారు. కానీ, తనకు మంత్రి పదవి వస్తుందని, బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కనుమరుగవుతుందని పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తూ మరోసారి నయవంచనకు పాల్పడుతున్నాడు. 2001 నుంచి టీఆర్ఎస్ పార్టీని అనేక మంది మోసం చేసినా, పార్టీపై కుట్రలు చేసినా చెక్కుచెదరకుండా తెలంగాణను సాధించి, రెండుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పార్టీని వీడిన కడియం పన్నాగాన్ని కనిపెట్టి బీఆర్ఎస్‌ను కాపాడుకుందాం.

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బిడ్డగా కార్యకర్తల కష్టాలను, త్యాగాలను ఎరిగిన వ్యక్తిగా, గుండెలోతు బాధతో, ఆవేదనతో మీకు మనవి చేయునది ఏమనగా! త్యాగధనులైన, నాయకులైన, కార్యకర్తలైన మీరు... తెలంగాణ తెచ్చిన పార్టీ, కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలి. కడియం శ్రీహరి కుట్రలను, మోసాన్ని, నమ్మక ద్రోహాన్ని గుర్తించి ఎవరూ బీఆర్ఎస్ పార్టీని వీడి వెళ్లవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల బాగోగులను చూసుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బిడ్డగా నేను మీకు హామీ ఇస్తున్నాను.

జై తెలంగాణ! జై కేసీఆర్!!

ఇట్లు
డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,
మీ జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే,
స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇంచార్జీ

నేను స్టేషన్‌ఘన్‌పూర్‌ను మాట్లాడుతున్న!

చావుదలకు లావుదుఃఖం అన్నట్టు ఈ వయస్సులో ఇదేం కెమిస్ట్రీ కడియం శ్రీహరి. తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర లేకున్నా, నువ్వు ఏనాడూ 'జై తెలంగాణ' అని అనకున్నా, తెలంగాణ కోసమే కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన బిడ్డపై నువ్వు చంద్రబాబు తొత్తుగా బరిలో దిగినా నేను ఓపిక పట్టిన. 'ఆనాడు తెలంగాణవాదులు నా కాలిగోటికి సరిపోరు' అని అహంకారంతో మాట్లాడినా ఓపిక పట్టిన. ఆ తర్వాత టీడీపీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకొంటే 'సరే పోనిలే' అనుకొని అక్కున చేర్చుకున్న. నా గడ్డమీద (స్టేషన్‌ఘన్‌పూర్) పుట్టిన బిడ్డవు కాకపోయినా నిన్ను నేను గుండెలకు అద్దుకున్న.

గులాబీ కండువా కప్పుకొని నువ్వు తిరుగుతుంటే నా ఇల్లిల్లూ నీకు హారతిపట్టింది కదా బిడ్డ! తెలంగాణ వచ్చినంక.. నువ్వు చాలా తెలివికల్లోనివని.. బుద్ధిమంతుడవని కేసీఆర్ నీకు ఎంపీ టికెట్ ఇస్తే నేను కండ్ల పండుగ లెక్క చూసుకున్న. మంచి మెజారిటీ ఇచ్చిన. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ఇగురమంతుడు, అనుభవశాలి కావాలని కేసీఆర్ ఎంపీగా ఉన్న నిన్ను ఢిల్లీ నుంచి పిలిపించి ఎమ్మెల్యే కాకపోయినా.. ఎమ్మెల్సీ కాకపోయినా ముఖ్యమంత్రి తర్వాత పెద్ద పోస్టు అయిన ఉపముఖ్యమంత్రి పదవి నీకు ఇచ్చారు. అప్పుడు నా గుండె ఉప్పొంగింది. ఆ తర్వాత నిన్ను కేసీఆర్ ఒక్కసారి కాదు, రెండు సార్లు ఎమ్మెల్సీని చేసిండు. ఎమ్మెల్సీగా ఉన్నా.. ఎమ్మెల్యే అయ్యావు. అదెలా అయ్యావో నాకు తెలుసు. నీకు తెలుసు బిడ్డా. అసెంబ్లీ ఎన్నికల ముందు 'కాంగ్రెస్‌లో చేరుతా' అని లీకులు ఇస్తే కేసీఆర్ నీ అనుభవశాలితనం అవసరం అని ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మళ్లీ గెలిపించాను. ఈ గడ్డ నుంచే నువ్వు అన్ని రకాల పదవులు వెలగబెట్టినవు బిడ్డ! ఎంపీ, ఉపముఖ్యమంత్రి, రెండుసార్లు ఎమ్మెల్సీ, మొన్నటికి మొన్న ఎమ్మెల్యే.. ఇన్ని పదవులు ఇచ్చినా నీకు అధికార యావ చావలేదాయె.

నీ అతి అనుభవశాలితనంతో.. ముందుజాగ్రత్తగా బీఆర్ఎస్ పార్టీలో నీ బిడ్డకు పోటీగా ఎవరూ ఉండొద్దని ఒక్కొక్కరిని ఒక్కొక్కరినీ బయటకు పంపిస్తివి. అయినా ఓపికపట్టినం. గులాబీ జెండా నీడల్నే ఉన్నడు, తండ్రి అయినా, బిడ్డ అయినా సరే పార్టీ నిర్ణయించిందని ఆఖరికి నీ బిడ్డ గెలుపు కోసం నా గడ్డ మీదున్న ప్రతీ బిడ్డా కష్టపడి పనిచేస్తుంటే, దిక్కూ దివాణం లేక ఇంట్ల ఉంటే నీకు అన్ని పదవులు ఇచ్చి అక్కున చేర్చుకుంటే.. ఉన్నట్టు ఉంటే ఏమైంది? చావుదలకు లావు దుఃఖం అన్నట్టు ఈ వయసులో ఇదేం పోయేకాలం బిడ్డా శ్రీహరి.

నీకు అధికారమే కావాలంటే.. అధికారం ఉన్న పార్టీలో చేరాలనుకుంటే నీ బిడ్డకు ఎంపీ టికెట్ ఇవ్వకముందే వద్దూ అనకపోయినవు? అప్పుడు నిన్నెవరు వద్దన్నరు శ్రీహరి? ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్టు ఈ వయసులో ఇదేం మోసం, ఇదేం ద్రోహం కడియం శ్రీహరి? తుచ్ఛమైన సంపద కోసం, అధికారం కోసం ఇంత యావ ఎందుకు శ్రీహరి? అయినా... కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ గురించి నువ్వేమన్నవో టీవీ ఇంటర్వ్యూలల్ల యాజ్జేసుకో.

బిడ్డా కడియం శ్రీహరి! నీవు ఇప్పుడు నాకు ఎడబాసిన బిడ్డవు. యెదమీద తన్నిన గునపానివి. నిన్ను నేనే కాదు, ఏ తల్లీ.. ఏ బిడ్డా.. క్షమించదుగాక క్షమించదు.

ఇట్లు
స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం

కేకే వివరించని విషయాలు

టంకశాల అశోక్

> రాజకీయాలలో విలువలు నానాటికీ మృగ్యమవుతూ అధికారం కోసం, డబ్బు కోసం ఎవరు ఎట్లైనా మారటం మరింత పెచ్చరిల్లుతున్న ఈ రోజుల్లో కనీసం కేశవరావు వంటి ప్రతిష్ట, విలువలు గల మేధావులు అయినా తమ పార్టీ మార్పిడికి తగిన కారణాలు చూపగలరని సాధారణ ప్రజలు ఆశిస్తారు. ఆయన బీఆర్ఎస్‌కు రాజీనామాను, కాంగ్రెస్‌లో ప్రవేశాన్ని ప్రకటించిన తర్వాత ఒక మీడియా సమావేశంలో, కొన్ని ఇంటర్వ్యూలలో మాట్లాడారు. కానీ, పార్టీ మారటానికి ఆయన చెప్పిన కారణాలలో సూటిదనం గానీ, నిజాయితీ గానీ కనిపించలేదు. పార్టీ మారటం తన స్వేచ్ఛ. కానీ, అందుకు కారణాలను తన వంటి స్థాయిగల వారి నుంచి దాపరికం లేకుండా తెలుసుకోవాలనుకోవడం ప్రజల హక్కు. ఆ హక్కును ఆయన స్పష్టంగా ఉల్లంఘించారు. ఆ విధంగా ప్రజాస్వామ్యం పట్ల ప్రజల విశ్వాస, గౌరవాలను తన వైపు నుంచి తాను మరింత తగ్గించారు.

రాజకీయవాదులు పార్టీలు మారటం చాలాకాలంగా ఉన్నది. అది ఎంతగా పెరుగుతున్నదో ప్రజలకు తెలంగాణతో పాటు దేశమంతటా కనిపిస్తున్నది. ఒకవేళ 'సాక్షి' సంపుటాల రచయిత పానుగంటి లక్ష్మీనరసింహారావు ఇప్పుడు జీవించి ఉంటే తన రాజకీయ వ్యంగ్య వైభవ రచనలకు తగిన సరంజామా లభిస్తున్నదని ఆనందించేవారో లేక ఈ వేగాన్ని అందుకోలేక సొమ్మసిల్లి పోయేవారో చెప్పలేం. నిజానికి ఈ పార్టీ ఫిరాయింపుల గురించి మామూలుగానైతే రాయవలసిన అవసరమే ఉండేది కాదు. మహా అయితే ఈ ధోరణి గురించి అందరినీ కలిపి ఒకసారి వ్యాఖ్యానించుకుంటే సరిపోయేది. కేశవరావును అందరితో జతగట్టలేం గనుకనే ఈ ప్రస్తుత రచన ఆయనకు జర్నలిస్టుగా, ఇతరత్రాగల అర్హతలను అటుంచి, ఒక విలువలు గల రాజకీయవాదిగా, సోషలిస్టు స్వాప్నికునిగా తనకు గల గుర్తింపు మూలంగా నాకు 1980లలో ఢిల్లీ రోజుల నుంచి తనతో మంచి పరిచయం. అది ఇప్పటివరకు చెక్కుచెదరలేదు. ఇప్పుడు ఆయన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి అకస్మాత్తుగా, ఇప్పుడు నెలకొన్న పరిస్థితుల మధ్య మారినప్పటికీ ఆ గౌరవభావం తగ్గుతున్నదని కాదు. కానీ, అదే సమయంలో తనట్లా మారటానికి చెప్పిన కారణాలలో మాత్రం సూటిదనం, నిజాయితీ, స్పష్టత లోపించాయని మాత్రం అనక తప్పడం లేదు. అన్నీ ప్రజలకు చెప్పవలసిన అవసరం లేదని, అది తన పైవసీ అని ఇతర రాజకీయవాదుల వలెనే తను కూడా అనదలుచుకుంటే అది ఆయన హక్కు.

ఇప్పుడు కేకే చెప్పిన, లేదా చెప్పలేదని మనకు అనిపిస్తున్న విషయాలలోకి వెళదాం. ఎవరైనా ఈ మాట అంటే, ఆయన తన మేధావి ధోరణిలో 'చెప్పలేదనిపించటం వాళ్ల పెర్‌సెప్షన్. చెప్పాననుకోవటం నా పెర్‌సెప్షన్. వాళ్ల పెర్‌సెప్షన్‌ను కూడా నేను గౌరవిస్తాను' అని అనవచ్చు. ఈ రెండు రోజులలో ఇదే మాట తను మీడియాతో తరచూ అన్నారు కూడా. ఇది ఒక ఎడతెగని మేధో వివాదం కనుక దానిని అట్లుంచి, ఆయన ప్రజలకు వివరించకుండా వదిలివేసిన విషయాలలోకి వెళదాం. వాటి గురించి తెలంగాణ దృక్కోణం నుంచి, ప్రజల దృక్కోణం నుంచి అర్థం చేసుకోవలసిన విషయాలు ఉన్నాయి కనుక ఇదంతా రాసుకోవడం. ఒకవేళ ఈ చర్చ వల్ల ప్రశ్నలు మాత్రమే తలెత్తి, సమాధానాలు లభించనట్లయితే (అందుకే అవకాశాలు ఎక్కువ), ఆ పని చేయవలసిన బాధ్యత తిరిగి కేశవరావుపైనే ఉంటుంది.

కేకేకు ఎదురైన ప్రధానమైన ప్రశ్న.. ఈ దశలో బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్తున్నారన్నది. అందుకు ఆయన సమాధానాలు రెండు. కాంగ్రెస్‌ను వదిలి కొంతకాలం తీర్థయాత్రలు చేశాను. కాంగ్రెస్‌లో ఉండింది 50 ఏండ్లకు పైగా కాగా, బీఆర్ఎస్‌లో ఉన్నది పదేండ్లు. ఇప్పుడు ఈ వయసు (84)లో తీర్థయాత్ర ముగించుకుని తిరిగి సొంత ఇంటికి పోవాలనుకున్నాను. ఒకవైపు 50 ఏండ్లు, ఇంకోవైపు పదేండ్లు. ఇందులో 50 ఏండ్లది మొగ్గ అయింది, అనేది ఒక జవాబు. ప్రస్తుతం బీఆర్ఎస్ కష్టాల్లో ఉన్న మాట నిజం. కానీ కాంగ్రెస్ ఇంకా పెద్ద కష్టాల్లో ఉందనేది రెండవ జవాబు. ఇందుకు సంబంధించి మరొక ప్రశ్న.. బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించి పోవటమేమిటంటే కాంగ్రెస్‌లో అంతకన్నా ఎక్కువ అనుభవించానన్నది సమాధానం. మొదటిసారి రాజ్యసభకు కాంగ్రెస్ మద్దతు వల్లనే గెలిచానని, రెండోసారి మాత్రమే బీఆర్ఎస్ బలంతోనని వివరణ.

కేశవరావు కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లోకి వెళ్లడం తెలంగాణ ఉద్యమం అనే బలమైన కారణం వల్ల. దానిని తీర్థయాత్ర అంటున్నారు ఆయన ఇప్పుడు. రెండు పార్టీల మధ్య కాలాన్ని సంవత్సరాలలో కొలుస్తున్నారు. బీఆర్ఎస్ కన్నా కాంగ్రెస్ ఎక్కువ కష్టాలలో ఉందని సమర్థించుకొన జూస్తున్నారు. తెలంగాణ పట్ల ప్రేమతో కాంగ్రెస్‌ను వదిలిన తర్వాత బీఆర్ఎస్‌లో కొనసాగింది ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకుని. బీఆర్ఎస్ పాలనలో మంచి అభివృద్ధి జరిగినట్లు ఒప్పుకుంటున్నారు కూడా. అటువంటప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన నిర్ణయం, బీఆర్ఎస్‌తో ప్రయాణం కేవలం తీర్థయాత్ర వంటిది అవుతుందా? ఆ స్థితిలో ఎక్కడ ఉండాలనే నిర్ణయం ఏ పార్టీలో ఎన్నేళ్లు అనే లెక్కలను బట్టి జరుగుతుందా? పోతే కాంగ్రెస్ కష్టాలు ఆ పార్టీ 2014లో ఓడినప్పుడే మొదలై 2019 ఓటమితో తీవ్రమయ్యాయి. ఆ తర్వాత మరొక ఐదేండ్లు గడిచాయి. అయినా తనకు కాంగ్రెస్ మాతృసంస్థ అనుకుంటే ఈ పదేండ్ల కష్టకాలంలో గుర్తుకురాని పార్టీ ఇప్పుడు ఎందుకు వచ్చినట్లు? తీర్థయాత్ర ఇంతకాలం ఎందుకు ముగించలేదు?

> కేకే సమాధానాల వల్ల మనకు ఈ స్పష్టతలేవీ రాలేదు. అదీగాక తాను పదేండ్లుగా ఉన్న బీఆర్ఎస్ కష్టకాలంలో ఉందని అంగీకరిస్తున్నప్పుడు, ఆ పదేండ్ల క్రితం నుంచే కష్టాలలో ఉండిన కాంగ్రెస్ అనే ఒక బయటి పార్టీపై, ఇప్పటికీ కష్టాలలో ఉన్న పార్టీపై అకస్మాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చిందనటం అసహజంగా, కృత్రిమంగా, తర్కవిరుద్ధంగా తోచడం లేదా?

ఈ సందర్భంగా మీడియా వారు కేశవరావు కుమార్తె తన జీహెచ్ఎంసీ మేయర్ పదవిని కాపాడుకోవటం కోసం బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరుతుండటాన్ని ప్రస్తావిస్తూ.. అందుకు తాను కూడా అదే సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించారు. అందుకు ఆయన తడబడుతూ, మీడియాను మెప్పించగల సమాధానం కోసం ఆయన ఆలోచించడానికి సమయం లేకకావచ్చు, తన కుమార్తె నిర్ణయం గురించి తనకు అసలు తెలియనే తెలియదని, ఆమె స్వతంత్రురాలైన ఒక వ్యక్తి అని, తన నిర్ణయం తాను తీసుకుందని ప్రకటించారు. కేకే వివరణలలో సూటిదనం, నిజాయితీ, స్పష్టత లేదని దీనితో మరింతగా తేలిపోయింది. తమ నిర్ణయాలకు రెండు రోజుల ముందు కాంగ్రెస్ నాయకులు కేకే ఇంటికి వెళ్లి ఆయనను, తన కుమార్తెను కలిపి పార్టీలోకి ఆహ్వానించిన వివరాలు అప్పుడే మీడియాలో వెలువడ్డాయి. ఊహాగానాలు మొదలయ్యాయి. వాటిని ఇద్దరూ ఖండించలేదు. ఆహ్వానం గురించి తాను, తన కుమార్తె చర్చించుకోలేదన్నట్లు, ఆమె తనను సంప్రదించి తన అంగీకారం తీసుకోకుండానే, తన నిర్ణయం తాను తీసుకుందన్నట్లు, తర్వాత ఒకరికి తెలియకుండా ఒకరు ఒకే సమయానికి పార్టీ మార్పిడి నిర్ణయం తీసుకున్నామన్నట్లు ఆయన ఇప్పుడు చెప్తున్నారు. ఇవన్నీ మనను తప్పుదారి పట్టించజూసే విఫల వివరణలు అవుతాయా, లేక నిజాయితీగల వివరణలా?

తన రాజ్యసభ గడువు ఇంకా రెండేళ్లు ఉందని, బీఆర్ఎస్ నుంచి ఎన్నికైనవాడిని గనుక ఒకవేళ రాజీనామా చేయవలసి వస్తే చేస్తానని కేకే చెప్పారు. అయితే అసెంబ్లీలో కాంగ్రెస్‌కు మెజారిటీ ఉంది కనుక తిరిగి ఎన్నికయ్యే అవకాశం ఉన్నందున, ఆ పార్టీ మళ్లీ అవకాశం ఇస్తే తీసుకుంటామన్నారు. ఆయన వంటి మేధావి, తెలంగాణకు కట్టుబడిన వ్యక్తి రాజ్యసభలో కొనసాగితే పార్టీలకు అతీతంగా అందరం సంతోషిస్తాం. అయితే